# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 479 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,గురువారం.02.10.2025 పేజీలు :6 వెల : రూ.4

## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి










## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన డీజీపీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి ని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి కలిశారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## పేదల జీవితాల్లో మార్పులకు ఆర్ఎస్ఎస్ కృషి ప్రధాని మోదీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుంది. దిల్లీలోని బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరుగుతున్న ఈ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్‌కు 'శతాబ్ది' కానుక

న్యూఢిల్లీ : భారత స్వాతంత్ర్య సంగ్రామోద్యమంలో ఇసుమంత పాత్ర కూడా లేని సంస్థ, ప్రజలను మతం, కులాల ఆధారంగా విభజించి విద్వేష జాఢ్యాన్ని పెంచిపోషించే సంస్థను ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశంసలు గుప్పించారు. ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగానికి కొనసాగింపుగా రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్)పై ఆయన తన స్వామిభక్తిని చాటుకున్నారు. న్యూఢిల్లీలోని బిఆర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో ఆ సంస్థ శతాబ్ది ఉత్సవాల వేడుకల్లో మోడీ పాల్గొన్నారు. భారత రాజ్యాంగాన్ని ఏనాడూ గౌరవించని, అస్సలు ఆమోదించేందుకు కూడా మనస్కరించని ఆర్ఎస్ఎస్ పేరుతో స్మారక తపాల బిళ్లను, రూ.100 నాణేన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ..తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నాం.. మరోవైపు భారతమాత చిత్రం ఉందని, స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని ఆయన పేర్కొన్నారు. పేదల జీవితాల్లో మార్పు కోసం ఆర్ఎస్ఎస్ కషి చేస్తోందన్నారు. అనేక రంగాలకు విస్తరించినా విభేదాల రహితంగా, ఐక్యంగా ఆర్ఎస్ఎస్ నిలబడిందని, 'దేశమే ముందు' అనేది ఆర్ఎస్ఎస్ నినాదమని, అందువల్లే ఇది సాధ్యమైందని ఆయన చెప్పారు.




## కాంగ్రెస్ పార్టీ ప్రతి అభ్యర్థిని గెలిపించు కోవాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

ములుగు మండలం ఇంచర్ల ఎం ఆర్. ఫంక్షన్ హాల్ లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా అధ్యక్షతన మండల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొని వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున ములుగు మండలంలోని ప్రతి గ్రామంలో వార్డు సభ్యులు మరియు సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అందరిని గెలిపించే బాధ్యత ప్రతి నాయకుడు తీసుకోవాలని చెప్పారు గత పాలనలో ఎలాంటి పనులు జరిగాయో,ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో జనాలకు అర్థం అయ్యే విధంగా వివరించుకుంటూ పార్టీ అభ్యర్థుల విజయంలో తోడుగా ఉండాలని కొందరు రాజకీయ పరిజ్ఞానం లేని మూర్ఖులు రిజర్వేషన్ల గురించి తప్పుడు ప్రచారం చేస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని వారికి మన నాయకులు బుద్ధి చెప్పి జనాలకు అర్థం అయ్యే విధంగా చేయాలని అన్నారులి నేను నా కుటుంబ సభ్యుల కోసం రాజకీయం చేయనని అలాంటి పరిస్థితి ఉంటే ఇంత మంది నన్ను ఆదరించే వారు కాదని తప్పుడు కూతలు కోస్తున్న వారిని హెచ్చరించిలి రిజర్వేషన్ ప్రకారం పార్టీ కోసం కష్ట పడ్డ వారికి అవకాశాలు వస్తాయని రాని వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారిని నది తగిన విధంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జిల్లా అభివృద్ధి గురించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విజయాలతో జెండా ఎగురవేయాలని నాయకులకు పిలుపునిచ్చిన మంత్రి సీతక్క ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్ , సీనియర్ నాయకులు చల్ల నారాయణ రెడ్డి ,కొత్తగూడెం మండల పార్టీ అధ్యక్షుడు సారయ్య,రాష్ట్ర నాయకు,సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,మహిళ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, చైర్మన్లు డైరెక్టర్లు,వివిధ గ్రామ కమిటీల అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ అప్పలనాయుడుకు చంద్రబాబు ప్రశంస

### సామాన్యుడిని ఎంపీ చేసిన ఘనత మాదే సభా వేదికగా కొనియాడిన ఏపీ ముఖ్యమంత్రి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్ట అక్టోబర్ 1**

విజయనగరం ఎంపీ అప్పలనాయుడుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. దత్తి గ్రామంలో పేదల సేవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీ అప్పలనాయుడు పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. పార్లమెంటు సభ్యుడిగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న విధానం ప్రశంసనీయమని కొనియాడారు. ముఖ్యంగా ఆయన పార్టీ కార్యక్రమాలను శక్తివంతంగా నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీని ప్రాణంగా చూసుకుంటున్నారని సభా వేదికగా ప్రశంసించారు. సామాన్య కార్యకర్తను ఎంపీ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ కామెంట్లతో సభా ప్రాంగణం చప్పట్లతో మారుమోగిపోయింది.



# పత్తి రైతులకు ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలి.

**సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్...**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామం. అకాల వర్షాల వల్ల నష్ట పోయిన పత్తి రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని సామాజిక కార్యకర్త మహేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని బిజ్వార్, మగ్దంపూర్, అవసలోనిపల్లి గ్రామాలలోని ఎర్రబారిన పడిన పత్తి పంటలను పరిశీలించి మాట్లాడారు. పత్తి పంటలకు పెట్టుబడి భారం అధికంగా ఉందని దానికి తోడు అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు మండలంలోని అన్ని గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఎర్రబారిన పడిన పత్తి పంటలను పరిశీలించి నష్టపరిహారం అందించాలని కోరారు.


# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు మక్తల్ లో మాట్లాడుతూ**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం అని రిజర్వేషన్ కల్పించామని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ పార్టీ పరంగా మాత్రమే రిజర్వేషన్ జి ఓ ను విడుదల చేయడం చాలా విడ్డూరం అని ఆయన మండిపడ్డారు విద్య ఉద్యోగం ఉపాధి అంశాలలో 42% రిజర్వేషన్ ఎందుకు అమలుపరచడం లేదని వారు అన్నారు కేవలం బీసీలను మోసం చేయడానికి పార్టీ పరంగా మేము 42 శాతం రిజర్వేషన్ ఇచ్చామని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ కి దమ్ముంటే విద్య ఉపాధి కొలువుల అంశాలలో ఎందుకు ఇవ్వడం లేదు బీసీలకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్రపతితో బిల్లు పెండింగ్లో ఉండడం రాష్ట్ర గవర్నర్తో పెండింగ్లో ఉండడం ద్వారా ఏ విధంగా ఎలక్షన్ కి వెళ్తారు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది కాబట్టి తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ 8 తారీకు రద్దు కావడం ఖాయమని వారు జ్యోస్యం చెప్పారు ఇప్పటి వరకు ఆడపిల్లకు బతుకమ్మ చీరలు పంచలేదు రైతు రుణాలు మాఫీ చేయలేదు అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు పేద ప్రజలకు సంక్షమే పాలలు ఆడించడం లో ప్రభుత్వం విఫలం అయిందని వారు అన్నారు

# జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలు, పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ దసరా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని కోరారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి పనిలో విజయం సాధిస్తూ ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసారు.

# పింఛన్ల పంపిణీలో కలెక్టర్లు

మంగళగిరి, యడ్లపాడు : సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు పింఛను నగదును బుధవారం లబ్ధిదార్లకు అందించారు. గుంటూరు కలెక్టర్ మంగళగిరిలో, పల్నాడు కలెక్టర్ చిలకలూరిపేట మండలం యడ్లపాడులో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. మంగళగిరిలోని టిడ్కో కాలనీలో పింఛన్లను పంపిణీ చేసిన గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,56,904 మందికి రూ. 111.34 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

# నాగారం ప్రజలకు దసరా శుభాకాంక్షలు: విజయదశమి ఆశీస్సులు పొందాలని ఆకాంక్ష

**చెడుపై మంచి విజయాన్ని చాటే పర్వదినం దసరా!**



**నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం అక్టోబర్ 1**

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ పాత్రికేయ మిత్రులు దసరా పండుగను పురస్కరించుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పాత్రికేయ మిత్రులు చంచల సంతోష్ కుమార్, కరుణాకర్ గౌడ్, శివకుమార్, సతీష్ కుమార్, రజినీకాంత్ గౌడ్ బాలకృష్ణ రాకేష్లు సంయుక్తంగా ఈ శుభాకాంక్షలు తెలిపారు.

విజయదశమి విశిష్టత:

దసరా లేదా విజయదశమి పండుగ హిందూ సంస్కృతిలో అత్యంత ముఖ్యమైనది. ఇది చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది. తొమ్మిది రాత్రులు శక్తి స్వరూపిణి అయిన నవ దుర్గలను పూజించే శరన్నవరాత్రులు ముగిసిన తర్వాత పదవ రోజున ఈ పండుగను జరుపుకుంటారు.

మహిషాసురమర్దిని విజయం: అమ్మవారు తొమ్మిది రోజుల పాటు మహిషాసురుడితో పోరాడి, పదవ రోజున అతడిని సంహరించి విజయం సాధించినందుకు ప్రతీకగా దీనిని జరుపుకుంటారు.

శ్రీరాముడి విజయం: అలాగే, రావణుడిపై శ్రీరాముడు విజయం సాధించినందుకు గుర్తుగా కూడా ఈ పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ.

కొత్త ప్రారంభాలకు దినం: విజయదశమి రోజున ఏ పని ప్రారంభించినా విజయం సిద్ధిస్తుందని ప్రగాఢ నమ్మకం. అందుకే దీనిని 'విజయాలు అందించే రోజు'గా భావిస్తారు.

పాత్రికేయ మిత్రుల సందేశం:

ఈ శుభాకాంక్షల సందేశంలో పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ, "ఈ విజయదశమి పర్వదినం నాగారం మున్సిపాలిటీ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ జగన్మాతను ప్రార్ధిస్తున్నాము" అని పేర్కొన్నారు. ఈ పండుగ సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా ఉంటూ, తమ సంప్రదాయాలను కొనసాగించాలని వారు కోరారు.

పండుగ వాతావరణంలో నాగారం:

దసరా సందర్భంగా నాగారం ప్రాంతమంతా పండుగ శోభతో కళకళలాడుతోంది. ప్రజలు కొత్త దుస్తులు ధరించి, బంధుమిత్రులను కలుసుకొని, ఆయుధ పూజలు, శమీ పూజలు నిర్వహించి, తీపి వంటకాలతో పండుగను ఉల్లాసంగా జరుపుకుంటున్నారు.

# కడపఅనాధ పిల్లలకు మంత్రి నారా లోకేస్ చేయూత



**కడప జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

దువ్వూరులో తల్లిదండ్రుల మృతితో అనాధలైన లక్ష్మి, యశ్వంత్ అనాధ పిల్లలను ఆదుకోవాలని కడప కలెక్టర్‌కు లోకేష్ ఆదేశం ప్రధానమంత్రి మిషన్ వాత్సల్య పథకం కింద.. నెలకు చెరో రూ. 4వేలు ఆర్థికసాయం ప్రకటించిన కలెక్టర్

# 100 నాని ఆవిష్కరించిన ప్రధాని మోదీ




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక 100 నాణెం ఆవిష్కరించారు

# నాగారం మున్సిపాలిటీలో వాహన పూజలు ఘనంగా





నివాస్ న్యూస్ మేడ్చల్ జిల్లా నాగారం, అక్టోబర్ 1 : నాగారం మున్సిపాలిటీ పరిధిలో వాహన పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయం తో పాటు అన్ని వార్డు కార్యాలయాల్లో కమిషనర్ శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల సేవలో ఉండే వాహనాల భద్రత మరియు నిరంతర సేవా వినియోగం దృష్ట్యా ప్రతి సంవత్సరం ఈ విధంగా పూజలు నిర్వహించడం పరంపరగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సంతోష్ కుమార్, మేనేజర్ శ్రీ సురేష్ రెడ్డి, రెవెన్యూ అధికారి శ్రీ నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ ఇన్‌చార్జ్ తిరుపతి రెడ్డి,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ శ్రీదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిరాజ్, శానిటేషన్ విభాగం నుండి ప్రదీప్, ఏ.బాబు పాల్గొన్నారు. అదేవిధంగా 20 వార్డుల వార్డు ఆఫీసర్లు, కార్యాలయ అందరూ సిబ్బంది పరిశుభ్రత సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# విజయదశమి అంటేనే విజయం.జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు,

**మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, మను చౌదరి ఐఏఎస్..**

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 1

జిల్లా కలెక్టర్ మను చౌదరి ఐఏఎస్ దసరా (విజయ దశమి) పండగ విజయానికి ప్రతీకగా నిలుస్తుంది అని తెలిపినారు దసరా అనేది చెడును జయించి మంచిని సాధించడం జ్ఞానం యొక్క విజయాన్ని చాటి చెప్పడం వంటి సంస్కృతులకు ప్రాధాన్యం వహిస్తుంది . మహిషాసురుని పై దుర్గా మాత సాధించిన విజయానికి గుర్తు గా అమ్మవారిని కొలుస్తూ తలుస్తూ దేవీ శరన్నవరాత్రులను వివిధ అలంకరణలతో అలంకరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని, ప్రజలందరికీ అమ్మవారి కరుణ కటాక్షాలు కలగాలని అమ్మవారి చల్లని చూపులు మన అందరిపై ఉండాలని , జిల్లా ప్రజలందరికీ అన్నింటా విజయం సిద్ధించాలని కోరుకుంటూ,ఈదసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ మాను చౌదరి జిల్లా



ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు దుర్గాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు





నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం అక్టోబర్ 1 నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతి రోజూ అభిషేకం, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించబడుతున్నాయి. సాయంత్రం నక్షత్ర హారతితో ఆలయం భక్తిమయ వాతావరణంలో మునిగిపోయింది. బుధవారం రోజు దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దివ్య దర్శనం పొందారు. ఉత్సవాల్లో ప్రముఖులు కూడా పాల్గొన్నారు. మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి, మాజీ కౌన్సిలర్ సరిత రమేష్, నాయకులు శ్రీనివాస్, వేణు, కీసర ఎస్ ఐ హరి ప్రసాద్, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, ఇతర కాలనీ అధ్యక్షులు హాజరై పూజల్లో పాల్గొన్నారు. మంగళవారం సరస్వతి అమ్మవారి అలంకారం సందర్భంగా గణేష్ శర్మ, ఆధ్యాత్మిక వేత్తలు పిల్లలకు ప్రవచనం నిర్వహించారు. వంద మందికి పైగా పిల్లలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. "ప్రతి నవరాత్రి కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో విజయవంతంగా జరుగుతున్నాయి" అని ఆయన తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, కిరణ్, అవినాష్, జగన్, శివ, వికాస్, కృష్ణ రెడ్డి, నాగరాజు, వినోద్, రమేష్, హరి, సంతోష్, రాజు రెడ్డి, శ్రీనివాస్ వర్మ, ఉదయ్,

జగదీశ్వర్ రావు, రామచందర్, ఆనంద్, హుస్సేన్ రావు, నాగిరెడ్డి కీలక పాత్ర పోషించారు. బుధవారం రోజు ప్రత్యేకంగా మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి దర్శనమిచ్చి అమ్మవారిని ఆరాధించారు. భక్తి, ఆధ్యాత్మికత, ఉత్సాహంతో రాంపల్లి ప్రాంతం నవరాత్రి ఉత్సవాల్లో మునిగిపోయింది.

# భద్రాచలం దగ్గర వరద గోదావరినే50 అడుగులకు చేరిన నీటిమట్టంనీట మునిగిన రోడ్లు, పంటల

**భద్రాచలం నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

రెండో ప్రమాద హెచ్చరిక జారీ కంట్రోల్రూమ్ ల ఏర్పాటు భద్రాచలం భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగానే ప్రవహిస్తుండగా. మంగళవారం సాయంత్రానికి 50 అడుగులకు చేరింది. తెల్లవారు జామున 3.30 గంటలకు 48 అడుగులకు చేరుకోగా కలెక్టర్జితేశ్వి పాటిల్రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మధ్యాహ్నం సబ్కలెక్టర్మృణాల్శ్రేష్ఠ గోదావరి స్నానఘట్టాల వద్ద వరద పరిస్థితిని పరిశీలించారు. భక్తులు సెల్ఫీలు దిగేందుకు నదిలోకి వెళ్లకుండా బారికేడ్లు, ఐరన్జాలీలు ఏర్పాటు చేశారు. సబ్కలెక్టర్ఆఫీసులో 08743-232444, 7981219425, కలెక్టర్ ఆఫీసులో 08744-241950, ఐటీడీఏ ఆఫీసులో 7995268352 నంబర్లతో కంట్రోల్రూమ్లను ఏర్పాటు చేశారు. వరద బాధితులు ఆయా నంబర్లకు ఫోన్చేయాలని కలెక్టర్సూచించారు. 24 గంటలూ ఆఫీసర్లు సిద్ధంగా ఉంటారని, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. బూర్గంపాడు, మణుగూరులో వాగుల సమీపంలోని వరి, పత్తి పంటలు నీటమునిగాయి. భద్రాచలం -పేరూరు రూట్ లో దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రోడ్డుపై వరద పారుతుండగా రాకపోకలు నిలిచిపోయాయి. ఏపీ విలీన మండలాల్లోని ఏటపాక మండలం నెల్లిపాక వద్ద రోడ్డు మునిగింది. వీఆర్పురం, కూనవరం మండలాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఎగువన పేరూరు వద్ద గోదావరి తగ్గుముఖం పట్టగా.. భద్రాచలం వద్ద 51 అడుగుల గరిష్ట నీటిమట్టం చేరుకుని




తర్వాత తగ్గుతుందని ఆఫీసర్లు పేర్కొంటున్నారు. మహారాష్ట్ర నుంచి వచ్చే వరద కారణంగా, కురుస్తున్న వర్షాలతో మరో వారం పాటు గోదావరి తగ్గుతూ,పెరుగుతూ ఉంటుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగాల ఉండాలని సూచిస్తున్నారు.

రామన్నగూడెం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక ఎత్తివేత

ఏటూరునాగారం : ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి రెండో ప్రమాద హెచ్చరికను మంగళవారం సాయంత్రం అధికారులు ఉపసంహరించారు. మూడు రోజులుగా తొలి ప్రమాద హెచ్చరిక కొనసాగు తుండగా నదిలో16.110 మీటర్ల మేర వరద ప్రవహించింది. కాగా.. సాయంత్రం 6 గంటలకు 15.800 మీటర్లకు తగ్గడంతో సీడబ్ల్యూసీ అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక ఎత్తివేశారు. అయినా.. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు, ఇతర పనులకు నదిలోకి దిగవద్దని అధికారులు సూచించారు.


# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో.రాణించాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి బి దీప బి.గోపాలం.




నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండలం వాడ్వాట్ గ్రామానికి చెందిన తల్వార్ నరసింహ కీర్తిశేషురాలు నర్సమ్మ కుమారుడు తల్వార్ ఉపేంద్ర మాగనూరు మండల కేంద్రం ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ, ప్రాథమిక పాఠశాల యందు నాలుగో తరగతి చదువుతున్న సమయంలో అక్కడ పనిచేస్తున్న టీచర్ బి. దీప క్రీడా స్ఫూర్తిని గమనించి, మక్తల్ స్టేడియం గ్రౌండ్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో విశ్రాంత పిటి బి.గోపాలం దగ్గర మెరుగైన శిక్షణ ఇప్పించి,2022లో హకీంపేట క్రీడా పాఠశాలకు నాలుగో తరగతిలో ప్రవేశం పొందినాడు. ప్రస్తుతము క్రీడా పాఠశాలలో 7వ తరగతి చదువుతూ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లో రోయింగ్ పడవ పోటీలలో రాష్ట్రస్థాయిలో 14 సంవత్సరాలలోపు బాలల విభాగమున ప్రథమ స్థానం పొంది ఖేలో ఇండియా ,జాతీయస్థాయి రోయింగ్.పడవ.పోటీలకు ఎంపికై, అక్టోబర్ 11 నుండి 17 వరకు కేరళ రాష్ట్రంలోని అల్లపూజహ(%ూశ్రీఖజూజూబఓష్ట్ర%) సరస్సులో జరుగు ఖే లో ఇండియాజాతీయ స్థాయి రోయింగ్ (పడవ)పోటీలలో పాల్గొంటున్నారని బి. దీప టీచర్ తెలిపారు. ప్రస్తుతము ఉపేంద్ర హైదరాబాద్ లో రోయింగ్ కోచ్ హేమంత్ దగ్గర మెరుగైన శిక్షణ పొందుతున్నాడని బి. దీప తెలిపారు.బి .దీప మాట్లాడుతూ పేద విద్యార్థి అయిన ఉపేంద్ర మునుముందు క్రీడల్లో రాణించి, అంతర్జాతీయ స్థాయిలో ఆడాలని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. విశ్రాంత పిఈటి బి. గోపాలం కృషి ఫలితంగా ఇవ్వాలా మన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి రోయింగ్ క్రీడల్లో జాతీయ స్థాయిలో పాల్గొనడం మొదటి సారి అని ఆమె ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఉపేంద్ర తండ్రి తల్వార్ నరసింహ కూలి పని చేస్తూ తన కుమారుని చదివిస్తున్నాడు, తన ఆశయం తన లక్ష్యము తన కుమారుడు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగము పొందాలని, జాతీయస్థాయి క్రీడాకారుడు ఉపేంద్ర కు ఆర్థిక సహకారం అందిస్తున్న బి. గోపాలము కు, బి. దీప టీచర్కు నరసింహ కృతజ్ఞత కృషిలు తెలియజేస్తూ, సంతోషాన్ని వ్యక్తపరిచారు. వుడ్ వాట్ ప్రజా ప్రతినిధులు ,ప్రజలు తల్వార్ ఉపేందర్ ను అభినందించారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చల్వాయి లో అమ్మవారీ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం రోజు మంత్రి సీతక్క ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు వారి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు,గ్రామస్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,మండల పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కన్నాయిగూడెం మండలంలో బి ఆర్ ఎస్ బీజేపీ వివిధ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరినా కన్నాయిగూడెం మండల నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించిన మంత్రి సీతక్క**



**ములుగు కన్నాయిగూడెం నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

బుధవారం.రోజునా ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ,బుట్టాయిగూడెం, ఐలాపురం, నుండి బి ఆర్ ఎస్. బీజేపీ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినా కన్నాయిగూడెం మండల నాయకులు పార్టీలో చేరినవారికి ఏటూరునాగారం మండల పరిధిలో పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రివర్యులు సీతక్క మరియు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్

పార్టీలోకి చేరినవారు

బుట్టాయిగూడెం

1.సునార్కని రమేష్ (మాజీ వార్డ్ మెంబెర్ )
2.కుమ్మరి కోటేష్ (బి ఆర్ ఎస్ యూత్ యంగ్ డైనమిక్ లీడర్)
కావిరి నర్సింహారావు (యూత్ యుంగ్ డైనమిక్ లీడర్)
3.జోడే కొమురయ్య (బి ఆర్ ఎస్. సీనియర్ నాయకులు)
4.కావిరి మల్లయ్య (బి ఆర్ ఎస్. సీనియర్ నాయకులు)
5.గాందేర్ల అంజయ్య (బి ఆర్ ఎస్ యూత్ నాయకులు )
6.జనగాం మల్లేష్
7.సునార్కని గోవర్ధన్
8.కావిరి నర్సింగరావు
09.కావిరి భైరేష్
10.దుర్గం రవి

ఐలాపూర్

పూశెట్టి అన్వేష్
ఆలం ముత్యారావు
మల్లెల సమ్మయ్య
మండేపల్లి మహేష్
మండేపల్లి రాజేష్
తెల్లం చొక్కారావు
తెల్లం చంద్రయ్య
బడిశా మంజుల
సలాం బన్నీ

వీరికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రివర్యులు సీతక్క, ములుగు డీసీసీ అధ్యక్షులు

సీతక్క.మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో చాలా గొప్ప గొప్ప పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డ్స్, సన్నబియ్యం, విద్య, వైద్యం, ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ విడుదల చేయనున్నారు అందరూ కలిసి మెలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెల్లాలి అర్హులైన వారందరికీ ప్రభుత్వం నుండి విడుదలైన ప్రతి పథకం అందజేస్తాం, అని కోరారు కార్యక్రమం లో భాగంగా కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, ఎస్. సి.ఎస్.టి అట్రాసిటీ కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేర్ప పగిడయ్య,మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీరేలా, భాస్కర్, కోడె తిరుపతి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు %ం౧% యాకుబ్, జిల్లా నాయకులు శోభన్, మండల యూత్ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డ్రంకెన్ డ్రైవ్ చేసేవాళ్లు టెర్రరిస్టులుసజ్జనార్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

హైదరాబాద్ సీపీగా బాధ్య తలు తీసుకున్నాక సజ్జనార్ చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. 'డ్రంకెన్ డ్రైవ్ చేసేవాళ్లు టెర్రరిస్టులతో సమానం. తాగిన మత్తులో వాహనం నడిపి ఎంతమందిని చంపుతారో, వాళ్లే చనిపోతారో తెలియదు. అందుకే అలాంటి వాళ్లను వదిలే ప్రసక్తే లేదు' అని సజ్జనార్ హెచ్చరించారు. ఆయన సరిగ్గా మాట్లాడారని, డ్రంకెన్ డ్రైవ్ చేసేవాళ్లను వదలొద్దని నెటిజన్లు సపోర్ట్ చేస్తున్నారు.

# రాష్ట్ర ప్రజలందరికి విజయదశిమి శుభాకాంక్షలు తెలియజేసిన రాజంపేట టీడీపీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్ అభిమాని పసుపులేటి వినోద్



నివాస్ న్యూస్ రాజంపేట అక్టోంబర్ 01, దసరా అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే హిందూ పండుగ, ఇది ముఖ్యంగా రెండు ప్రధాన కథలను గుర్తు చేస్తుంది ఒకటి రామాయణం ప్రకారం శ్రీరాముడు రాక్షస రాజు రావణుడిని ఓడించి సీతను రక్షించడంబీ మరొకటి దుర్గాదేవి మహిషాసుర మర్ధినిగా మహిషాసుర అనే రాక్షసుడిని సంహరించడం. ఈ పండుగ నవరాత్రుల (తొమ్మిది రోజుల) ముగింపులో వస్తుంది మరియు ప్రజలు రావణ దహనం చేసి, దేవీ పూజలు చేసి కుటుంబంతో కలిసి పండుగను ఆనందిస్తారు.

శ్రీరాముడి కథ

హిందూ పురాణాలలో రామాయణ ఇతిహాసంలో అయోధ్య యువరాజు శ్రీరాముడు తన భార్య సీతను రావణుడు అపహరించినప్పుడు ఆమెను రక్షించడానికి బయలుదేరాడు.

అతను రాక్షస రాజు రావణుడిని, అతని సోదరుడు కుంభకర్ణుడు, మరియు కుమారుడు మేఘనాథుడుతో సహా అతని సైన్యాన్ని ఓడించాడు.

ఈ విజయం చెడుపై మంచి సాధించిన విజయానికి నిదర్శనం.

దుర్గాదేవి కథ

మరొక కథనం ప్రకారం, దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించింది.

మహిషాసురుడు ఒక భయంకరమైన రాక్షసుడు, మరియు అతని సంహారంతో లోకంపై అతని అరాచకం నుండి విముక్తి పొందింది.

ఈ కథ కూడా చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుంది.

పండుగ ప్రాముఖ్యత

దసరా లేదా విజయదశమి నవరాత్రుల ముగింపును సూచిస్తుంది, ఈ తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు జరుపుకుంటారు.

ఈ రోజున, ప్రజలు రావణుడి దిష్టిబొమ్మలను తగలబెట్టి పండుగను జరుపుకుంటారు.

ఇది సరైన మార్గాన్ని ఎంచుకోవాలని మరియు శ్రీరాముడిలా ధైర్యంగా ఉండాలని నేర్పుతుంది.

కుటుంబాలు రుచికరమైన స్వీట్లను పంచుకుంటూ, బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటూ పండుగను జరుపుకుంటారు.

సమాధానాల్లో తప్పులు ఉండవచ్చు. మరింత తెలుసుకోండి

దసరా కథ ఎ పితర కిడ్స్ నెట్వర్క్ – దసరా, విజయదశమి (లేదా బెంగాల్లో బిజోయా) అని కూడా పిలుస్తారు, ఇది తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాల ముగింపు. రావణుడు, అతని కుమారుడు మేఘనాథుడు మరియు సోదరుడు కుంభకర్ణుడిని రాముడు చంపినందుకు గుర్తుగా జరిగే పండుగ ఇది. ఇది చెడుపై మంచి యొక్క విజయంగా పరిగణించ

దసరా పండుగ వెనుక పురాణ కథ ఇదే

దసరా పండుగ అంటే దేవీ నవరాత్రులే ముందుగా గుర్తుకొస్తాయి. దసరా పండుగకు ఎక్కువమంది గుర్తు తెచ్చుకునే పురాణ కథ కూడా మహిషాసుర మర్ధిని కథే. మహిషాసురుడు ఒక భయంకరమైన రాక్షసుడు.

దసరా పండుగ అర్థం పూజ, ప్రాముఖ్యత ఎ బ్రిటానికా – దసరా చాలా ఉత్సాహంగా మరియు కోలాహలంగా జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో ఇది విలీనం చేయబడింది రామ్ లీలా రాముడి జీవిత కథ యొక్క గాలా థియేట్రికల్ ఎనక్షన్. రావణుడి దిష్టిబొమ్మలు–తరచూ వాటితో పాటు మేఘనాద (రావణుడి

దసరా కథ %ు% అర్థవంతమైన బహుమతి ఆలోచనలు విజయదశమి అని కూడా పిలువబడే దసరా, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా భారతదేశంలో అత్యంత విస్తృతంగా జరుపుకునే పండుగలలో ఒకటి. పురాణాలు మరియు సంప్రదాయాలలో లోతుగా పాతుకుపోయిన ఈ శక్తివంతమైన పండుగ నవరాత్రుల ముగింపును సూచిస్తుంది మరియు రాక్షస రాజు రావణు

దశమి నాడు దుర్గా మాత మహిషాసుర రక్షాసుడిని సంహరించింది. ఈ కారణంగా కూడా ఈ రోజు ప్రత్యేకమైనది. దసరా రోజు దేవిని పూజిస్తే కష్టమైన పనుల్లో విజయం సాధించి శత్రువులపై విజయం సాధిస్తారు. రావణుడిపై విజయం కోసం శ్రీరాముడు కూడా దేవిని పూజించాడని చెబుతుంటారు. దసరా సందర్భంగా

దసరా వ్యాసం ఆంగ్లంలో – 10 లైన్లు, చిన్న – పొడవైన వ్యాసం – ఫస్ట్క్రై

రాముడు రాక్షస రాజు రావణుడిని ఓడించి చెడుపై మంచి సాధించిన విజయాన్ని ఇది సూచిస్తుంది . ప్రజలు రావణుడి దిష్టిబొమ్మలను తగలబెట్టి జరుపుకుంటారు ఇది చూడటానికి చాలా సరదాగా ఉంటుందికుటుంబాలు రుచికరమైన స్వీట్లు మరియు పండుగ ఆహారాన్ని ఆస్వాదించడానికి కలిసి వస్తాయి. దసరా

దసరా ఎందుకు జరుపుకుంటారు? 2025లో పండుగ యొక్క ప్రాముఖ్యత


రామాయణంలో వివరించిన విధంగా రాక్షస రాజు రావణుడిపై శ్రీరాముడు సాధించిన విజయానికి ప్రతీకగా చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా జరుపుకుంటారు. హిందూ పురాణాలలో ఈ రోజు రావణుడిపై రాముడు సాధించిన విజయాన్ని సూచిస్తుంది మరియు దుర్గాదేవి మహిషాసురునిపై విజయం సాధించింది

దసరా ఉత్సవాలకు సిద్ధమైన పసిడి పురి – మైసూరుతో పోటీ దసరా అంటేనే రాయలసీమలో గుర్తుకు వచ్చేది ప్రొద్దుటూరు. ఇక్కడ దసరా ఉత్సవాలను తిలకించాలంటే ఎవరికైనా రెండు కళ్లూ చాలవు. విచిత్ర వేషధారణలు భేతాళ నృత్యాలు, ఆకాశంలో తారాజువ్వలు అవ్వాయి సువ్వాయిల పేలు

చెడుపై మంచి విజయానికి గుర్తుగా జరుపుకునే ప్రధాన హిందూ పండుగ. ఇది రామాయణంలో రావణుడిపై రాముడు సాధించిన విజయాన్ని కొన్ని ప్రాంతాలలో మహిషాసురుడిపై దుర్గాదేవి సాధించిన విజయాన్ని గుర్తుచేస్తుంది

# గోపికృష్ణ కాలనీలో దేవీ నవరాత్రులు: జై భవానీ సేవా సమితి ఆధ్వర్యంలో 'సేవా సత్కారం'

## ఆధ్యాత్మికతతో పాటు సేవాభావం పెంపు - కమిషనర్, ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు






నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం, అక్టోబర్ 1 నాగారం మున్సిపాలిటీ 20వ వార్డు పరిధిలోని గోపికృష్ణ కాలనీలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో, అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. జై భవానీ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారిని మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు, స్థానిక పెద్దలు దర్శించుకుని, భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

మున్సిపల్ సిబ్బందికి ఘన సత్కారం

ఈ సంవత్సరం ఉత్సవాలలో భాగంగా జై భవానీ సేవా సమితి ఒక విశేషమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. సమాజానికి నిస్వార్థ సేవలు అందిస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది సేవలను గుర్తించి, వారిని ఘనంగా సత్కరించింది.

పరిసర పరిశుభ్రత సిబ్బంది, మంచినీటి సరఫరా సిబ్బంది, విద్యుత్ సిబ్బంది సేవలకు గుర్తింపుగా ఈ సత్కార కార్యక్రమం జరిగింది.

వాటర్ బోర్డు మేనేజర్ సాయి కిరణ్ గౌడ్, ఆంజనేయులు, పరిశుభ్రత సిబ్బంది బాబు, శ్రీకాంత్ మరియు వారి బృందాలకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేశారు. ఈ సత్కారం పట్ల సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ, సమాజానికి సేవ చేసే అవకాశాన్ని తాము గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు.

నివేదిక ముగింపు:

భక్తి, ఆధ్యాత్మిక వాతావరణానికి సేవా భావాన్ని కూడా జోడించడం ద్వారా గోపికృష్ణ కాలనీలోని నవరాత్రి ఉత్సవాలు ఈ ప్రాంతంలో విశేష ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 'ఉపాధి' కూలీలు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసింది. ప్రతి ఇంటి నిర్మాణంలో ఉపాధి పథకం కింద 90 రోజులపాటు పనులు నిర్వహించేందుకు అనుమతిస్తూ పంచాయతీరాజ్ శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉపాధి కూలీకి రోజుకు రూ.307 వేతనం ఇస్తున్నారు. 90 రోజులకుగాను వారికి రూ.27,630 వరకు ప్రయోజనం కలగనుంది. బేస్మెంట్ స్థాయి నిర్మాణం వరకు 40 రోజులు, స్లాబ్ నిర్మాణం వరకు 50 పని దినాల్లో నిబంధనల మేరకు పనిచేయవచ్చు.



# సొంత భవనంలో నుండి అద్దెభవనం లోకా..?

పల్నాడు జిల్లా : రైతులకు, గ్రామాల ప్రజలకు చేరువలో అందుబాటులో ఉన్న బుచ్చిపాపన్నపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్)ను కేవలం రాజకీయ జోక్యంతో మార్చడం సరికాదని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెం గ్రామ సొసైటీని గోగులపాడుకు మార్చడానికి నిరసిస్తూ నరసరావుపేట కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాను బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సొంత భవనాలున్న పిఎసిఎస్లు అదే భవనంలో కొనసాగాలని గతంలో టిడిపి ప్రవేశపెట్టిన జీవోను ఆ పార్టీ ప్రభుత్వమే తుంగలో తొక్కిందని అన్నారు. బుచ్చిపాపన్నపాలెం తన స్వగ్రామం కావడం, వైసిపి బలంగా ఉండడం వంటి కారణాల నేపథ్యంలో టిడిపి కూటమి నాయకులు మారుస్తున్నారని విమర్శించారు. రామిరెడ్డిపాలెం, గోగులపాడు, ఆరేపల్లి గ్రామాల రైతులకు, ప్రజలకు అందుబాటులో 3 దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన బుచ్చిపాపన్నపాలెంలోని సొసైటీని రాజకీయ దుర్దేశంతో గోగులపాడు గ్రామంలోని అద్దె భవనంలోకి మారుస్తున్నారని చెప్పారు. ఇటీవల సొసైటీ అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టిడిపి కూటమి నాయకులు సొసైటీ కార్యదర్శిపై ఒత్తిడి చేసి కంప్యూటర్లను, ఫర్నిచర్, సామగ్రిని గోగులపాడు అద్దె భవనంలోకి తరలించారన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్

## దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా పెన్షన్.

Pensions Disbursed in This Month October-2025 | Updated Time:01/10/2025 10:55 AM

< 25% >=25% And < 50% | >= 50% And < 75% | > 75%

| S.No | District | Physical Progress: No. of Pensions Released | Physical Progress: No. of Pensions Disbursed | Physical Progress: Percentage of Disbursement | Financial Progress: Amount Released (Rs.) | Financial Progress: Amount Disbursed (Rs.) | Financial Progress: Percentage of Disbursement |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | ANANTHAPURAMU | 279933 | 250560 | 89.51 | 1247758000 | 1111271500 | 89.06 |
| 2 | VIZIANAGARAM | 273706 | 242805 | 88.71 | 1161556000 | 1025620500 | 88.3 |
| 3 | SRIKAKULAM | 311310 | 271327 | 87.16 | 1317141000 | 1136341500 | 86.27 |
| 4 | KRISHNA | 235655 | 202297 | 85.84 | 1022598500 | 873711000 | 85.44 |
| 5 | ANNAMAYYA | 217657 | 186066 | 85.49 | 939414000 | 797989500 | 84.95 |
| 6 | EAST GODAVARI | 235502 | 200965 | 85.33 | 1030044500 | 874444000 | 84.89 |
| 7 | BAPATLA | 227105 | 193040 | 85 | 970073000 | 819746000 | 84.5 |
| 8 | DR.B.R. AMBEDKAR KONASEEMA | 236705 | 198603 | 83.9 | 1019199500 | 845940500 | 83 |
| 9 | ANAKAPALLI | 257322 | 214271 | 83.27 | 1086335500 | 898699500 | 82.73 |
| 10 | WEST GODAVARI | 226127 | 186972 | 82.68 | 974046500 | 800861500 | 82.22 |
| 11 | CHITTOOR | 268307 | 218708 | 81.51 | 1147345000 | 927966000 | 80.88 |
| 12 | KAKINADA | 272107 | 220831 | 81.16 | 1179060000 | 948818000 | 80.47 |
| 13 | NANDYAL | 215005 | 174448 | 81.14 | 926414000 | 747407000 | 80.68 |
| 14 | VISAKHAPATNAM | 160200 | 129614 | 80.91 | 700428000 | 563285000 | 80.42 |
| 15 | TIRUPATI | 262995 | 212329 | 80.73 | 1128435500 | 904378500 | 80.14 |
| 16 | PRAKASAM | 284279 | 228706 | 80.45 | 1248891000 | 996678500 | 79.81 |
| 17 | SRI POTTI SRIRAMULU NELLORE | 305344 | 244321 | 80.01 | 1325673000 | 1052936500 | 79.43 |
| 18 | GUNTUR | 253992 | 201619 | 79.38 | 1105195500 | 870956500 | 78.81 |
| 19 | PALNADU | 272735 | 215044 | 78.85 | 1195976500 | 935653500 | 78.23 |
| 20 | ELURU | 260765 | 205211 | 78.7 | 1141407000 | 891622500 | 78.12 |
| 21 | NTR | 229874 | 180734 | 78.62 | 992708500 | 774894000 | 78.06 |
| 22 | KURNOOL | 238755 | 186122 | 77.96 | 1037955000 | 802658500 | 77.33 |
| 23 | YSR KADAPA | 256817 | 193059 | 75.17 | 1114564500 | 832235000 | 74.67 |
| 24 | PARVATHIPURAM MANYAM | 140066 | 105132 | 75.06 | 598199500 | 445221500 | 74.43 |
| 25 | SRI SATHYA SAI | 263987 | 195978 | 74.24 | 1155387000 | 848057000 | 73.4 |
| 26 | ALLURI SITHARAMA RAJU | 122507 | 62131 | 50.72 | 516448000 | 260431000 | 50.43 |
| 27 | ART (PLHIV) Pensions | 42008 | 41236 | 98.16 | 168264000 | 164948000 | 98.03 |
| | Total | 6350765 | 5162129 | 81.28 | 27450518500 | 22152772500 | 80.70 |

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

పండుగ రోజు కూడా, ఒకటో తారీఖు ఉదయాన్నే ఇంటికి వెళ్లి పెన్షన్లు అందచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది. ఉదయం 11 గంటలకే, 82 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి. మరి కొద్దిసేపట్లో విజయనగరం జిల్లాలో "పేదల సేవలో.." కార్యక్రమంలో పాల్గొని , ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు .


# చౌక ధరల దుకాణదారుడిపై కేసు నమోదు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

పీసీ పల్లిలో మంగళవారం చౌక ధరల దుకాణదారుడిపై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కేసు నమోదు చేశారు. 13వ నెంబర్ చౌక ధరల దుకాణంలో ఎన్ఫోర్స్మెంట్ డీటీ భూపతి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి 200 కేజీల బియ్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. రికార్డులు పరిశీలించి అవకతవకలు జరిగినట్లు నిర్ధారించారు. దుక్కన దారుడు పై 6ఏ కేసు నమోదు చేసినట్లు డిటి మీడియాకు తెలిపారు.

# అరసవిల్లి సూర్య దేవాలయంలో అద్భుతం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

స్వామి వారి మూలవిరాట్టును తాకిన సూర్య కిరణాలు రేపు కూడా మూల విరాట్టును తాకనున్న సూర్యకిరణాలు ప్రతీ సంవత్సరం మార్చి 9,10 తేదీల్లో (ఉత్తరాయణం)అలాగే అక్టోబర్ 1,2 తేదీల్లో (దక్షిణాయణం)సూర్య కిరణాలు మూల విరాట్ ను తాకుతాయి. అద్భుత దృశ్యాన్ని తిలకించిన భక్తులు.


# మానవతావాది చలవాది ప్రకాష్



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ 1అక్టోబర్ 2025:**

పాల్వంచలో ఉన్న డిఏవి స్కూల్ నందు ఆయా గా పనిచేసే మేకల నాగమణి,వీళ్ళ అబ్బాయి మేకల నవీన్ రోజువారి కూలీ కి వెళ్ళగా చాలా ఎత్తు నుంచి కింద రాళ్ల మీద పడ్డాడు. నడుము లో డిస్క్ విరిగిపోయింది. దానికి ఆపరేషన్ చేయించాలి అని డాక్టర్లు తెలియజేశారు.వారికి చిన్న రేకుల షెడ్డు ఒకటి ఉన్నది అది అమ్మేసి ఆ వచ్చిన డబ్బులతో ఆపరేషన్ వరకు చేయించగలిగారు.ఈ పది రోజుల నుండి మంచం మీద పడుకోని పడుకొని ఆపరేషన్ చేసిన ప్రాంతంలో పుండ్లు పడినవి మళ్లీ హాస్పిటల్ కి తీసుకెళ్లడానికి అవసరమైన డబ్బులు లేక దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో చలవాది ప్రకాష్ తన మిత్రబృందం సహాయంతో ముప్పై ఒక్క వేయి రూపాయలు అందించి మానవత్వం చాటుకున్నారు.మెడికల్ షాప్ అజ్ఞాతదాత ఆరు నెలల వరకు మెడిసిన్ నేను ఇస్తాను అని ముందుగా నెల రోజులకు సరిపోను మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ పేదవారికి ఇట్లా అత్యవసరంగా ఆరోగ్య నిమిత్తం అవసరం పడినప్పుడు డబ్బులు లేకపోతే ఆ బాధలు చాలా వర్ణాతీతం అది అనుభవించిన వారికే తెలుస్తుంది ఇలాంటి టైంలో భగవంతుడు మనకు ఇచ్చిన వారికి ఎంతో కొంత ఎదుటి వారికి సహాయం చేస్తేనే మన జీవితానికి ఒక అర్థం దొరుకుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో. పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, చలవాది రాజ్యలక్ష్మి, బచ్చు సూర్యనారాయణమూర్తి, డోగిపర్తి నగేష్, మణిసాయి, సాయిలిఖిత్, సాయి వర్షిత్ సాయి రుహన్,ప్రేమ్ కుమార్, సాయిశ్రిత పాల్గొన్నారు.ఆపదలో ఆదుకున్న చలవాది ప్రకాష్ మరియు వారి మిత్ర బృందానికి కి మేకల నాగమణి ధన్యవాదాలు తెలిపారు.

# భక్తులను ఆకట్టుకున్న మహిషాసుర మర్దిని అలంకారం





**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం నందు గల ముత్యాలమ్మ తల్లి దేవాలయం నందు ఈరోజు అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పూజల్లో పాల్గొన్నారు అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ మహిషాసుర మర్దిని అలంకారం భక్తులను ఎంతో ఆకట్టుకున్నది.

# అధిక లాభం ఆశ చూపి కోట్లల్లో దోచేస్తున్న ముఠా అరెస్ట్

**వరంగల్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

పెట్టిన పెట్టుబడికి అధిక మొత్తంలో లాభం ఆశ చూపిస్తూ ప్రజల నుండి కోట్ల రూపాయలను దోచేసిన నలుగురు సభ్యుల ముఠాను టాస్క్ ఫోర్స్, పాలకుర్తి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి 5లక్షల92వేల రూపాయలతో పాటు, 684.5 గ్రాముల బంగారు నాణాలు,150 గ్రాముల బంగారు ఆభరణాలు,ఒక కారు సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్, రసీదు పుస్తకాలు, క్యాష్ కౌంటింగ్ మిషన్, చెక్ బుక్స్, స్టాంప్స్ తో పాటు పొలాలు, ఇంటి స్థలాలకు సంబంధించిన పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు :

1.తెప్పాలి సైదులు, తండ్రి పేరు బిక్షం, వయస్సు 55, స్వగ్రామం గడ్డి పల్లి, సూర్యాపేట జిల్లా. ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా.

2. మనుబోతుల రామకృష్ణ, తండ్రి పేరు సాయిరామ్, వయస్సు 36, నందిగామ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా.

3. పొడిల సురేష్ కుమార్, తండ్రి పేరు వెంకటనర్సయ్య, వయస్సు 35, స్వగ్రామం పెన్ పహాడ్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం, పాలకుర్తి, జనగామ జిల్లా.

4.పొడిల శ్రీధర్, తండ్రి ఆంజనేయులు, వయస్సు 30, స్వగ్రామం హుజూర్ నగర్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం పాలకుర్తి, జనగామ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ..%ఎ% పోలీసులు అరెస్ట్ చేసిన ముఠాలోని ప్రధాన నిందితుడు తెప్పాలి సైదులు తన భార్య నారాయణమ్మ పేరు మీద హెబ్సిబా పేరుతో ఒక సంస్థను 2023 సంవత్సరంలో ఏర్పాటు చేసాడు. అనంతరం ప్రధాన నిందితుడు 2024 సంవత్సరంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక లాభాలు ఆశ చూపిస్తూ చీటీ వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఈ చిట్టీ లో చేరే వారు ముందుగా ఆరు వేల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. సభ్యులు చెల్లించిన డబ్బులో నాలుగు వేలు తన వద్దనే డిపాజిట్ చేసుకొని మిగితా రెండు రెండు వేల రూపాయలకు సభ్యులకు ఈ సంస్థపై నమ్మకం నమ్మకం కలిగేందుకు సభ్యులకు రెండు వేల రూపాయల విలువ వస్తువులను అందజేస్తాడు వాస్తవంగా ఈ వస్తువుల విలువ కేవలం మూడు వందలు మాత్రమే వుంటాయి. ఈ సంస్థ లో ఒక సభ్యుడు ఎన్ని సభ్యత్వాలైన పొందవచ్చు. ఇందులో జాయిన్ అయిన ప్రతి సభ్యుడికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున 20 నెలల పాటు డబ్బు ను తిరిగి అందజేసేవాడు. ప్రధాన నిందితుడు మిగితా నిందితులతో కలసి గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని సుమారు 28, 493 సభ్యత్వాలను నమోదు చేసుకోవడంతో పాటు వీరి నుండి 4వేల రూపాయల చొప్పున మొత్తం 11 కోట్ల39 లక్షల రూపాయలు ప్రజల డబ్బు ను తన వద్దనే భద్రపరుచుకొని వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అదే కాకుండా నిందితుడు సభ్యులకు కేవలం మూడు వందల రూపాయల విలువ వస్తువులను అందజేయడం ద్వారా మరో4కోట్ల 84 లక్షల రూపాయలను మోసం చేసినట్లుగా పోలీసుల దర్యాప్తు లో నిర్ధారణ అయింది.ముఖ్యంగా ప్రజలు అత్యాశతో ఈ సంస్థ లో లక్షల్లో పెట్టుబడి కూడా జరిగింది. ఈ సంస్థపై పోలీసులకు పలు పిర్యాదులు రావడంతో పాటు ఈ ముఠా సభ్యులు ప్రజల సొమ్ము తో తప్పించు పారిపోయే ప్రమాదాన్ని గుర్తించిన పోలీసులు ముఠా సభ్యులను అదుపులోకి విచారించగా ఈ ముఠా పాల్పడే మోసం పోలీసులకు వెల్లడించడంతో పాటు ఈ ముఠా వసూల్ చేసిన డబ్బును వివిధ 17 బ్యాంకుల్లో జమ చేసినట్లుగా గుర్తించిన పోలీస్ అధికారులు, 5కోట్ల 48 లక్షల, 64 వేల రూపాయలకు సంబంధించి ఎలాంటి లావా దేవీలు జరగకుండా బ్యాంక్ ఖాతాలను నిలిపివేయడం జరిగిందని.

ప్రధాన నిందితుడు పై గతంలో మెదక్, సూర్యాపేట జిల్లాలతో పాటు ఇల్లందు, ఎల్. బి నగర్ పోలీస్ స్టేషన్ల లో సుమారు పదికి పై గా చీటింగ్ కేసులు ఉన్నట్లు వరంగల్ సీపీ వెల్లడించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ ప్రజలు అధిక మొత్తం లో లాభం వస్తున్నది అని బోగస్ కంపెనీ లను నమ్మి ఎక్కువ మొత్తం లో డబ్బులు జమ చేస్తే ఎప్పుడో ఒకప్పుడు ఆ కంపెనీ బోర్డ్ తిప్పేస్తారు అప్పుడు మొత్తం నష్టపోతారు. ఇటువంటి మోసాగాళ్ల మాటలు నమ్మకుండా డబ్బులు పెట్టుబడి పెట్టేముందు జాగ్రత్తగా ఆలోచించాలి తక్కువ సమయం లో ఎక్కువ లాభం వస్తున్నదని చెబితే ఎవరు నమ్మవద్దని సీపీ ప్రజలకు సూచించారు.

ఈ ముఠా పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్న పేట, టాస్క్ ఫోర్స్ ఏసీపీ నర్సయ్య, మధుసూదన్, టాస్క్ ఫోర్స్ ఇన్స్ స్పెక్టర్ పవన్, పాలకుర్తి సిఐ జానకీరాం రెడ్డి, పాలకుర్తి ఎస్. ఐ, టాస్క్ ఫోర్స్ ఎస్. ఐ వంశీ కృష్ణ, దిలీప్,తో టాస్క్ ఫోర్స్ మరియు పాలకుర్తి పోలీస్ సిబ్బంది ని పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.

# జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్త దాతలకు సన్మానం

**అపోహలు వీడండి రక్తదానం చేసి మరొకరికి ప్రాణ దాతలు అవ్వండి: కోనేరు పూర్ణ చంద్రరావు**

**ఇంటికో రక్తదాతలను తయారు చేయడం యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ లక్ష్యం**

**నివాస్ న్యూస్ లక్ష్మీ దేవి పల్లి**

స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో రక్తదాతలను ఘనంగా సత్కరించారు. లయన్స్ క్లబ్ కొత్తగూడెం అధ్యక్షుడు లగడపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ సభ్యులు లయన్ పూర్ణ చంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్త దాతల స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలుస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు రక్తదానంపై చైతన్యం అవగాహన కల్పించే దిశగా కృషి చేస్తున్నారని కొనియాడారు. అపోహలు, వివిధ కారణాల వల్ల ఒకప్పుడు శిబిరాలు ఏర్పాటు చేసి బతిమాలితే గానీ రక్తదానానికి ఎవరూ వచ్చేవారు కాదు. ఇప్పుడు పరిస్థితి మారింది. సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని మానవత్వం చాటుతున్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ.. రక్త దానం చేసేవారి సంఖ్య ఏటా పెరుగుతూ వస్తోంది. ఫలితంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎంతోమందికి పునర్జన్మ లభిస్తోంది. ఈ సందర్భంగా రక్త దాతలను ప్రోత్సహించడం కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేశామని అన్నారు.



ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్,సీనియర్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు, యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జెబి బాలు, మొరిశెట్టి మోహన్ రావు,మైనేని మోహన్ రావు, కూర శ్రీధర్, ఎంవీ చౌదరి, కోనేరు నాగేశ్వరరావు,జయ కుమార్, నరసింహా రావు, ప్రకృతి ప్రేమికుడు ఇంగ్లీష్ బాలు, కమలాకర్, రాజేష్, జుబ్బు, జావిద్ , మోమిద్ వినోద్ తదితరులు పాల్గొన్నారు


# తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గైన్నాకాలజిస్ట్ ను త్వరగా నియమించాలి

**ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది తక్కువగా ఉంది!సరిపడా సిబ్బందిని నియమించాలి!**

**ప్రతిపక్ష - ప్రజాపక్ష నేత - మెహర్ బాబా వాసం!**

**నివాస్ న్యూస్:తిరువూరు అక్టోబర్ 2**

తిరువూరు నియోజకవర్గ మండల కేంద్రముగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్ని నెలలుగా పెర్మనెంట్ గా సూపర్డెంట్ లేక అదే విధంగా మండల గ్రామాల నుండి వస్తునటువంటి గర్భిణీ స్త్రీలకు సరైన పరీక్షలు నిర్వహించుటకు గైన్ కాల్ జిస్ట్ లేని కారణంగా ఎంతో మంది గర్భిణీ స్త్రీలు ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజాపక్ష నేత మెహర్ బాబాకు వివరించిన బాధితులు. ఈ సందర్భంగా ఈ ఆసుపత్రిలో స్టాప్ కూడా అతి తక్కువగా ఉన్నారని ఇద్దరు ముగ్గురు చేసే పనులు ఒక్కరే చేస్తున్నారని ప్రజా పేషెంట్లకు ఓపి సీట్లు రాసే వద్ద కూడా ఒక్కోసారి మనుషులు లేకుండా పేషెంట్లకు సుగరు బీపీలు చూసే వద్ద కూడా కొన్ని సందర్భాల్లో చూసే వారు లేక పేషెంట్లు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు లేకపోలేదు ఆసుపత్రిలో పనులు చేసే భాగంలో ఉంటున్నారని ఏమిటని ప్రశ్నిస్తే సిబ్బంది తక్కువగా ఉన్నారని సమాధానం చెప్పిన సందర్భాలు లేకపోలేదని మెహర్ బాబా తెలిపారు. ఏదైనా చిన్న ప్రమాదాలు యాక్సిడెంట్లు జరిగిన నేపథ్యంలో పేషెంట్లు వచ్చినప్పుడు ఆసుపత్రిలో గాయాన్ని కుట్టి,కట్లు కట్టి డాక్టర్ చేయవలసిన చికిత్సను అక్కడ ఉన్న వేరే సిబ్బంది చేయటం ఆశ్చర్యాన్ని గురి చేస్తుందని మెహర్ బాబా తెలిపారు. ఎప్పటికైనా ఈ విషయంపై నియోజకవర్గ పాలకులైన శాసనసభ్యులు పై ఉ



న్నతాధికారులు స్పందించి తక్షణమే ఈ ప్రభుత్వాసుపత్రిలో కావలసినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలకు ఇబ్బందులు లేకుండా గైన్నాలజిస్ట్ ను నియమించాలని తిరువూరు నియోజకవర్గ,ప్రజాపక్షనేత మెహర్ బాబా విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి యూపీఐ చెల్లింపులో కీలక మార్పులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1 నేటి (అక్టోబర్ 1) నుంచి యూపీఐ చెల్లింపుల్లో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. యూపీఐను ఉపయోగించి ఒకేసారి రూ.5 లక్షల వరకు చెల్లింపులు చేయవచ్చు. గతంలో ఈ పరిమితి 1 లక్ష రూపాయలు మాత్రమే ఉండేది. అలాగే యూపీఐ యాప్ ద్వారా నేరుగా డబ్బులను అభ్యర్థించడం కుదరదు. మోసాలను నివారించడానికి ఈ కొత్త నిబంధనను తీసుకొచ్చారు.



# మాజీ మంత్రి జోగి రమేష్ పై కేసు నమోదు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

అనుమతి లేకుండా మైలవరం సి ఐ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడంతో పోలీస్ ఉన్నతధికారుల చర్యలు. జోగితో సహా మైలవరం, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన మరో ఏడుగురు వైసీపీ నాయకులపై కేసు నమోదు చేసినట్లు మైలవరం ఎస్సై కె.సుధాకర్ వెల్లడి.

# తెలంగాణకు 4 కేంద్రీయ విద్యాలయాలు కేటాయింపు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం దేశ వ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం వీటి నిర్మాణం కోసం రూ.5,863 కోట్లు కేటాయింపు తెలంగాణకు 4, ఏపీకి 4 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు తెలంగాణలో.. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల, వనపర్తి ఏపీలో.. మంగసముద్రం(చిత్తూరు), బైరుగానిపల్లె (కుప్పం), పలాస (శ్రీకాకుళం), శాఖమూరు (అమరావతి)

# అడిషనల్ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

తెలంగాణ ఇంటెలిజెన్స్ అడిషన్ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్ ఐపీఎస్.

# మందుబాబులకు షాక్ రేపు మద్యం దుకాణాలు బంద్





**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగలో ఓ ఆసక్తికర విషయం చోటుచేసుకుంది. దసరా పండుగ రోజే గాంధీ జయంతి రావడంతో.. రాష్ట్ర ప్రజలు తర్జనభర్జనలో పడ్డారు. రేపు(గురువారం) గాంధీ జయంతి సందర్భంగా మద్యం, మాంసం దుకాణాలు మూసివేస్తారు. దీంతో ఇప్పటి నుంచే షాపుల ముందు ప్రజలు బారులు తీరారు. రేపు(గురువారం) హైదరాబాద్ నగరవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసిపోతున్నాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. నిన్న(మంగళవారం) ఒక్కరోజే రూ. 270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. ఈ మేరకు ఇవాళ(బుధవారం) రూ. 300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ మందుబాబులు కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో ఎక్కడ చూసినా కిలోమీటర్ల కొద్దీ క్యూలైన్లలో నిలబడి మద్యం కోసం ఓపిగ్గా ఎదురు చూస్తున్న మందుబాబులే కనిపిస్తున్నారు..

# షెడ్యూల్ ఏరియాలో లంబాడాలకు ఇందిరమ్మ ఇల్లు ఎలా ఇస్తారు.?

**ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్..**
**గిరిజన ఉప ప్రణాళిక నిధులు వలస**
**గిరిజనేతరులకు దారా దత్తం చేస్తున్న ప్రభుత్వం..**



**నుగూరు వెంకటాపురం నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

లంబాడీలు ఎస్టీలు కాదని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర లలో ఆదివాసీలు రోడ్డు ఎక్కి పోరాటాలు చేస్తూ ఉంటే.. వలస వచ్చిన లంబాడిలకు షెడ్యూల్ ఏరియాలో ఇందిరమ్మ ఇల్లు ఎలా కేటాయిస్తారని ఆదివాసీ నవనిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ మండల పరిషత్ అధికారిని ప్రశ్నించారు. బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలో ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ యందు ఆదివాసీ నవనిర్మాణ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం కంతి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కుంజ మహేష్ మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో రాజ్యాంగ వ్యతిరేఖంగా వలస గిరిజనేతరులకు, లంబాడిలకు పెద్ద మొత్తం లో ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం సరికాదని అన్నారు. అర్హత ఉన్న ఆదివాసీలకు ఇల్లు ఎందుకు కేటాయించ లేదన్నారు. వెంకటాపురం మండలం లో ఉన్న లంబాడిలకు ఇల్లు కేటాయించి ఇక్కడున్న ఆదివాసీల మనోభావాలు, ప్రయోజనాలు దెబ్బతినేలా.. హక్కులకు భంగం వాటిల్లేలా మండల పరిషత్ అధికారి వ్యవహరిస్తూ ఉన్నాడని ఆయన మండిపడ్డాడు. లంబాడిలు భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342 సవరణ జరుగకుండా కేవలం ఒక 149 జీ ఓ తో ఎస్టీ హెూదా పొంది అప్పనంగా ఆదివాసీల హక్కులు అనుభవిస్తూ ఉన్నారని తెలిపారు. దీనితో ఆదివాసీలు మరింత అన్యాయానికి గురి అవుతున్నట్లు పేర్కొన్నారు. బీసీ మర్రిగూడెం లో కొందరు లంబాడిలు ఇల్లు, భూములు కొనుగోలు చేసినట్టు తెలిపారు. మైదాన ప్రాంతానికి చెందిన లంబాడిలు ఏజెన్సీ లో గిరిజనేతరులతో సమానం అని వారికీ ఇంటి పన్నులు పంచాయతీ అధికారులు ఇవ్వడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏజెన్సీ లో లంబాడిలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తే సహించేది లేదన్నారు. మండల పరిషత్ అధికారి లంబాడి మహిళ పేరుతా ఇచ్చిన ప్రొసీడింగ్స్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. గిరిజన ఉప ప్రణాళిక నిధులతో ఏజెన్సీ లో వలస గిరిజనేతరులకు వలస లంబాడిలకు ఇల్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం స్థానిక ఎన్నికలను దృష్టి లో పెట్టుకొని కొందరు రాజకీయ నాయకులు ప్రజలను మభ్యపెట్టడం పైన తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. బర్లగూడెం గ్రామపంచాయతీ కి మొదటి విడతలో మూడు ఇల్లు మాత్రమే కేటాయించారని తెలియజేశారు. గిరిజన పంచాయతీ అనే అధికార పార్టీ గిరిజనేతర నాయకులకు చిన్న చూపు అన్నారు. పెసా చట్టం ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఓటు కోసం ఆదివాసీలను ప్రలోభ పెట్టడం, బలవంతం పెట్టడం చేస్తే అట్రాసిటీ కేసులు పెట్టె పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల పేరుతా ఆదివాసీ గూడెల్లో ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే వారికీ సరైన బుద్ధి చెప్తామని అన్నారు.

# మానవతావాది చలవాది ప్రకాష్



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ 1అక్టోబర్ 2025:పాల్వంచలో ఉన్న డిఏవి స్కూల్ నందు ఆయా గా పనిచేసే మేకల నాగమణి,వీళ్ళ అబ్బాయి మేకల నవీన్ రోజువారి కూలీ కి వెళ్ళగా చాలా ఎత్తు నుంచి కింద రాళ్ల మీద పడ్డాడు. నడుము లో డిస్క్ విరిగిపోయింది. దానికి ఆపరేషన్ చేయించాలి అని డాక్టర్లు తెలియజేశారు.వారికి చిన్న రేకుల షెడ్డు ఒకటి ఉన్నది అది అమ్మేసి ఆ వచ్చిన డబ్బులతో ఆపరేషన్ వరకు చేయించగలిగారు.ఈ పది రోజుల నుండి మంచం మీద పడుకోని పడుకొని ఆపరేషన్ చేసిన ప్రాంతంలో పుండ్లు పడినవి మళ్లీ హాస్పిటల్ కి తీసుకెళ్లడానికి అవసరమైన డబ్బులు లేక దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో చలవాది ప్రకాష్ తన మిత్రబృందం సహాయంతో ముప్పై ఒక్క వేయి రూపాయలు అందించి మానవత్వం చాటుకున్నారు.మెడికల్ షాప్ అజ్ఞాతదాత ఆరు నెలల వరకు మెడిసిన్ నేను ఇస్తాను అని ముందుగా నెల రోజులకు సరిపోను మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ పేదవారికి ఇట్లా అత్యవసరంగా ఆరోగ్య నిమిత్తం అవసరం పడినప్పుడు డబ్బులు లేకపోతే ఆ బాధలు చాలా వర్ణాతీతం అది అనుభవించిన వారికే తెలుస్తుంది ఇలాంటి టైంలో భగవంతుడు మనకు ఇచ్చిన వారికి ఎంతో కొంత ఎదుటి వారికి సహాయం చేస్తేనే మన జీవితానికి ఒక అర్థం దొరుకుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో. పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, చలవాది రాజ్యలక్ష్మి, బచ్చు సూర్యనారాయణమూర్తి, డోగిపర్తి నగేష్, మణిసాయి, సాయిలిఖిత్, సాయి వర్షిత్ సాయి రుహన్,ప్రేమ్ కుమార్, సాయిశ్రిత పాల్గొన్నారు.ఆపదలో ఆదుకున్న చలవాది ప్రకాష్ మరియు వారి మిత్ర బృందానికి కి మేకల నాగమణి ధన్యవాదాలు తెలిపారు.

# జీవించే హక్కును హరించటం రాజ్యాంగ వ్యతిరేకం




నివాస్ న్యూస్ ప్రతినిధి.సిపిఐ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మావోయిస్టులనుమార్చి 2026 లోగా హతమారుస్తామనటం రాజ్యాంగ వ్యతిరేకమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారు. బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా బాల నరసింహ పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం జీవించే హక్కును ప్రతి ఒక్కరికి కల్పించిందన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగుతూ అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేయటం నియంత ధోరణికి నిదర్శనం అన్నారు. కాల్పుల విరమణ చేసి చర్చలు జరపాలని ఎంతోకాలంగా మావోయిస్టులు కోరుతున్నా పెడచెవిన పెట్టటం సరికాదన్నారు. రాజకీయంగా, సిద్ధాంతపరంగా భిన్నభిప్రాయాలు ఉంటాయని ఆ కారణంగా చంపేస్తారా అని ప్రశ్నించారు. మావోయిస్టులను చర్చలకు పిలవాలన్నారు. దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక మతోన్మాద సంపన్న వర్గాల అనుకూల,విధానాలను అనుసరిస్తుందని ప్రతిఘటించి పోరాడేందుకు పార్టీ క్యాడర్లు సిద్ధం కావాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఐదు జడ్పిటిసి, 15 ఎంపీటీసీ స్థానాలకు పోటీ

జిల్లాలో ఐదు జడ్పిటిసి, 15 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాలని జిల్లా కౌన్సిల్లో నిర్ణయించామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ చెప్పారు. అందుకు నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో సిద్ధం కావాలన్నారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతు ఇచ్చి గెలిపించామని, భవిష్యత్తు ఎన్నికల్లో ఇదే రీతిలో కలిసి పని చేద్దామని ఆనాడు కాంగ్రెస్ నాయకులు మాట ఇచ్చారన్నారు. దానికి కట్టుబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ కి సముచితమైన సీట్లు ఇవ్వాలన్నారు. వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేస్తామన్నారు. లేని పక్షంలో తమతో కలిసివచ్చే పార్టీల తో పొత్తు పెట్టుకుని పోటీలో దిగుతామన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చంద్రయ్య, రమేష్, శ్రీరామ్, సీఎన్ శెట్టి, రాబర్ట్, మోష, అబ్రహం, భాస్కర్, డంగు కుర్మయ్య, వంక గోపాల్, శ్రీహరి, కుతుబ్, ఎర్రకురుమయ్య, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6 నుంచి కాలేజీలు బంద్!




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1 తెలంగాణలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు మరోసారి బంద్ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ నెల 6 నుంచి కాలేజీల బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ఈరోజు అన్ని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అత్యవసరంగా సమావేశం కానున్నాయి. పెండింగ్ బకాయిలపై కార్యాచరణను ఈ భేటీలో రూపొందించనున్నారు. కాగా ఇటీవల రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15 నుండి నిరవధిక బంధ్ కు కాలేజీల యాజమాన్యాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

మాట తప్పారు?..

కాలేజీలు బంద్ కు పిలుపునివ్వడంతో విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుందనే నేపథ్యంలో ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన చర్చలకు సానుకూలంగా స్పందించి బంద్ పిలుపునకు వెనక్కి తగ్గాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం దసరా, దీపావళిలోగా పెండింగ్ లో ఉన్నమొత్తం బకాయిల్లో రూ.600 కోట్లను విడుదల చేయనున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటన చేశారు.

అయితే.. ఈ ప్రకటన వెలువడి రెండు వారాలు గడుస్తున్నా.. ప్రభుత్వం ఇంకా పెండింగ్ బిల్లులను విడుదల చేయలేదు. దీంతో మరోసారి ఆందోళన బాట పట్టేందుకు ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఫెడరేషన్ అఫ్ అసోసియేషన్స్ అఫ్ తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్స్ ఆధ్వర్యంలో ఇవాళ ఉదయం 11 గంటలకు అత్యవసర మీటింగ్ జరగనుంది. ఈ సమావేశం అనంతరం కాలేజీల బంద్ పై ఒక క్లారిటీ రానుంది. అయితే కాలేజీలు బంద్ అవ్వుతానే ప్రచారంతో తమ పిల్లల చదువుపై ప్రభావం చూపుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

## ఈ సమావేశంలో పాల్గొన్న ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 1

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు రెండవ సాధారణ ఎన్నికలు (జడ్పిటిసి, ఎంపీటీసీ మరియు గ్రామ పంచాయతీ) నిష్పక్షపాతంగా, పారదర్శకంగా మరియు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు మరియు ఎన్నికల నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో. ఎన్ ఎస్ యు ఐ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ పాల్గొని తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు..




# పెద్దపల్లి: రాత్రి 10 తర్వాత 144 సెక్షన్ అమల్లో




**పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 1**

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, చొప్పదండి మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలు దుర్గామాత నిమజ్జన ర్యాలీలను, నిమజ్జనాలను ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల లోపు మాత్రమే జరుపుకోవాలని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. రాత్రి 10 తర్వాత 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎటువంటి ఊరేగింపులకు అనుమతులు లేవని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నిబంధనలు ప్రజలు పాటించాలని సూచించారు.

# గుడ్ న్యూస్.. దసరాకు టీఎస్ఆర్టీసీ నుంచి 7,754 స్పెషల్ బస్సులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1

తెలంగాణ : దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) 7,754 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ప్రయాణికుల సౌకర్యార్థం జేబీఎస్, ఎంజీబీఎస్, ఆరాంఘర్, ఎల్బీ నగర్, ఉప్పల్ వంటి ప్రాంతాల్లో తాత్కాలిక బస్ స్టాండ్స్ ఏర్పాటు చేసింది. పండుగ ఛార్జీలు 2013 నాటి జీవో ప్రకారం మాత్రమే ఉంటాయని, తిరుగు ప్రయాణంలో బస్సులు ఖాళీగా వస్తుండటంతో తక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నామని అధికారులు తెలిపారు.

# పెళ్లి పీటలు ఎక్కుతున్న అల్లు శిరీష్




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1

అల్లు అర్జున్ సోదరుడు, హీరో అల్లు శిరీష్ ఓ ఇంటి వాడు కాబోతున్నాడు. 'ఈ రోజు మా తాతయ్య అల్లు రామలింగయ్య జయంతి సందర్భంగా శుభవార్త మీతో పంచుకోవాలనుకుంటున్న. అక్టోబర్ 31న నయానికతో ఎంగేజ్‌మెంట్ జరగబోతుంది. నా పెళ్లి చూడాలనేది నాయనమ్మ కల. కానీ, ఇటీవలే ఆమె మాకు దూరమైంది. కానీ, ఈ కొత్త ప్రయాణాన్ని ఆమె ఆశీర్వదిస్తుందని ఆశిస్తున్నా' అని పోస్ట్ చేశారు.

# విజయ్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ వినోద్ కుమార్ కు ఘన సన్మానం

## రక్త దాతలను ప్రోత్సహించడం లక్ష్యం






నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం విజయ్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ వినోద్ కుమార్ కు లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం లయన్ క్లబ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో విజయ్ బ్లడ్ బ్యాంక్ కొత్తగూడెం ఇంచార్జ్ వినోద్ కుమార్ ను సత్కరించారు. కొత్తగూడెం పరిసర ప్రాంత ప్రజలకు 24/7 అందుబాటులో ఉంటూ, అవసరమైనప్పుడు రక్తదానం చేసి, మరెందరిని రక్తదానం చేయడానికి ప్రేరేపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నందుకు ఈ గౌరవం దక్కింది. అభినందించిన యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ జెబి బాలు మరియు ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ ,సీనియర్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు, యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జెబి బాలు, మొరిశెట్టి మోహన్ రావు, మైనేని మోహన్ రావు, కూర శ్రీధర్, ఎంవీ చౌదరి, కోనేరు నాగేశ్వరరావు, జయ కుమార్,నరసింహారావు, ప్రకృతి ప్రేమికుడు ఇంగ్లీష్ బాలు, కమలాకర్, రాజేష్, జుబ్బు పాల్గొన్నారు.

# డా. కల్యాణి మిస్సింగ్




వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 1

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ – ఎంజిఎం హాస్పిటల్, జనరల్ మెడిసిన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డా. తంగెళ్ళ కల్యాణి (43) బుధవారం నుంచి కనిపించడం లేదని ఆమె భర్త డా. బండమీది విజయ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనతో కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# మద్యం లారీలో అగ్నిప్రమాదం. బాటిళ్లు ఎత్తుకెళ్లారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1

తెలంగాణ హైదరాబాద్‌లో మద్యం లోడుతో వెళ్తున్న లారీలో బుధవారం అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. హబ్సిగూడ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. లారీలో మంటలు రాగానే డ్రైవర్ వెంటనే వాహనాన్ని నిలిపి వేశాడు. కిందికి దూకి ప్రాణాలు దక్కించుకున్నాడు. అక్కడున్న కొందరు స్పందించి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అగ్ని ప్రమాదం వల్ల మద్యం బాటిళ్లు పాక్షికంగా కాలిపోయాయి. కొందరు ఆ బాటిళ్ల కోసం ఎగబడ్డారు.

# అమరావతి సోషల్ మీడియా నియంత్రణకు మంత్రులతో కమిటీ ఏర్పాటు.




అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 1

నారా లోకేష్ ఆధ్వర్యంలో మంత్రుల కమిటీ ఏర్పాటు. కమిటీలో సభ్యులుగా మంత్రులు అనిత, సత్యకుమార్, నాదెండ్ల, పార్థసారథి. తప్పుడు ప్రచారం, మిస్ఇన్ఫర్మేషన్, నేషనల్ సెక్యూరిటీ ముప్పులపై చర్యలకు కమిటీ సిఫారసులు. పౌర హక్కుల పరిరక్షణకు సూచనలు ఇవ్వనున్న మంత్రుల కమిటీ.

# తోటి వైద్యులు.. సంఘీభావంగా నిలవండి

పల్నాడు జిల్లా :నివాస్ న్యూస్ ప్రతినిధి స్టెతస్కోప్ పట్టుకుని రోగుల నాడి చూడాల్సిన వైద్యులు ప్లకార్డులు చేత పట్టుకుని రోడ్డెక్కారు. పల్నాడు జిల్లాలోని అన్ని పిహెచ్‌సిల వైద్యులు సమస్యల పరిష్కారం కోసం విధులు మానుకుని నరసరావుపేటలోని జిల్లా వైద్యారోగ్య శాఖ (డిఎంహెచ్ఓ) కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేస్తున్నారు. దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరడంతో వైద్యసేవలు స్తంభించాయి. దీనికి ప్రత్యామ్నాయంగా డిఎంహెచ్ఓ కార్యాల యం నుండి 25 మంది వైద్యులను పిహెచ్‌సిలకు పంపి వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ అంశంలో ప్రభుత్వ తీరును ఏపీ పిహెచ్‌సి డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు డాక్టర్ మమత తప్పుబట్టారు. జీవో 99ను రద్దు చేయాలని, దశాబ్దాలుగా పనిచేస్తున్న వైద్యులకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులతో వైద్యశాఖ కమిషనర్ చర్చలు విఫలమైన నేపథ్యంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని, తమకు తోటి వైద్యులు సంఘీభావంగా నిలవాలని కోరారు.

# తెలంగాణలో పింక్ బుక్ లేదు, రెడ్ బుక్ లేదు, బ్లూ బుక్ లేదు




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1 మాకు తెలిసిందల్లా ఖాకీ బుక్ మాత్రమే సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు కుటుంబ సభ్యులను కించపరిచేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు – డీజీపీ శివధర్ రెడ్డి డీజీపీ గా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు ఏ లక్ష్యంలో నన్ను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తాము లోకల్ బాడీ ఎన్నికలు మాకు మొదటి చాలెంజ్ శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నాము పోలీస్ శాఖలో 17000 ఖాళీలు ఉన్నాయి..ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం బేసిక్ పోలీసింగ్ తో సాంకేతికను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తాము.. మావోయిస్టులు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశార బయటకు రావడానికి, ఆయుదాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాం అని ప్రకటన రిలీజ్ చేశారు జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నపుడే ఆ నిర్ణయం జరిగింది.. అని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారు వేణుగోపాల్ ఇచిన స్టేట్ మెంట్ జగన్ ఖండించారు ప్రజా పోరాట పంథా సక్సెస్ అవట్లేదు అని మావోయిస్టులే అంటునారు పోలీసులు వేధిస్తారని అని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతి లోకి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం చాలా మంది ఇప్పటికే పార్టీ నుండి బయటకు వస్తున్నారు..రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ సుజాతక్క కూడా లొంగిపోయారు మావోయిస్టుల లతో మాకు ఇక్కడ సమస్య లేనపుడు వాళ్ళతో చర్చలు అనవసరం సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీం లకు పూర్తి సహకారం ఉంటుంది బేసిక్ పోలింగ్ – విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము మాకు ఉన్నదంతా ఖాకీ బుక్ ..మాకు పింక్ బుక్కు గురించి తెలియదు.

# డిజిపి శివధర్ రెడ్డి ప్రెస్ మీట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1 డీజీపీ గా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు ఏ లక్ష్యంలో నన్ను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తాము లోకల్ బాడీ ఎన్నికలు మాకు మొదటి చాలెంజ్ శాంతియుతంగా న్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నాము పోలీస్ శాఖలో 17000 ఖాళీలు ఉన్నాయి..ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం బేసిక్ పోలీసింగ్ తో సాంకేతికను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తాము.. మావోయిస్టులు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారు బయటకు రావడానికి, ఆయుదాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాం అని ప్రకటన రిలీజ్ చేశారు జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నపుడే ఆ నిర్ణయం జరిగింది.. అని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారు వేణుగోపాల్ ఇచిన స్టేట్ మెంట్ జగన్ ఖండించారు ప్రజా పోరాట పంథా సక్సెస్ అవల్లేదు అని మావోయిస్టులే అంటునారు పోలీసులు వేధిస్తారని అని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతి లోకి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం చాలా మంది ఇప్పటికే పార్టీ నుండి బయటకు వస్తున్నారు..రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ సుజాతక్క కూడా లొంగిపోయారు మావోయిస్టుల లతో మాకు ఇక్కడ సమస్య లేనపుడు వాళ్ళతో చర్చలు అనవసరం సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీం లకు పూర్తి సహకారం ఉంటుంది బేసిక్ పోలింగ్ / విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము మాకు ఉన్నదంతా ఖాకీ బుక్ ..మాకు పింక్ బుక్కు గురించి తెలియదు. ఇతరుల వ్యక్తిత్వ హనానికీ పాల్పడేలా సోషల్ మీడియా పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటాము

# కోటి రూపాయల ప్రభుత్వ నిధులు ప్రియుడి ఖాతాలోకి టూరిజం శాఖలో ఉద్యోగి నిర్వాకం

**27 నెలలుగా గవర్నమెంట్ సొమ్ము స్వాహా.. విచారణకు ఆదేశించిన టూరిజం ఎండీబి ఇద్దరు ఏజీఎంల సస్పెన్షన్.. ఉద్యోగినిపై కేసు**

**హైదరాబాద్ : పర్యాటక శాఖలో భారీగా నిధుల మళ్లింపు జరిగింది.**




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 1

జూనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న శ్రుతి అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని.. ఏకంగా రూ.1.05 కోట్లను తన ప్రియుడి బ్యాంకు అకౌంట్కు మళ్లించినట్లు తేలింది. దీంతో సదరు ఉద్యోగినిపై కేసు నమోదు చేయడంతో పాటు డబ్బులు రికవరీకి ఎండీ వల్లూరు క్రాంతి ఆదేశాలు జారీ చేశారు. నాలుగేండ్ల కింద టూరిజం శాఖలో కన్సల్టెంట్గా చేరిన శ్రుతి.. ఆ తర్వాత ఔట్‌సోర్సింగ్ మోడ్లో జూనియర్ అకౌంటెంట్‌గా బాధ్యతలు చేపట్టింది. సిబ్బంది, కార్మికులకు ఆర్టీజీఎస్ ద్వారా వేతనాలు పంపించే విధులు నిర్వర్తించేది. ఈ చెల్లింపులను అకౌంట్స్ ఏజీఎంలు పర్యవేక్షించాల్సి ఉన్నా.. వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆమె ఇదే అదునుగా భావించి నిధులు కాజేయడం మొదలు పెట్టింది. ప్రతినెలా వేతనాల చెల్లింపు సమయంలో వెండర్ పేరుతో కొంత మొత్తాన్ని అదనంగా జోడించి దారి మళ్లించేది. ఇలా 27 నెలల్లో ఏకంగా రూ.1.05 కోట్లు పక్కదారి పట్టించింది. ఇందులో రూ.80 లక్షలు ఒకే బ్యాంకు అకౌంట్లోకి జమ అయ్యాయి. ఆన్‌లైన్‌లో వేతనాలు చెల్లించేటప్పుడు ఒక ఉద్యోగి పేరును అదనంగా చేర్చి నిధులు డ్రా చేసింది. ఆమెకు 4 వేర్వేరు బ్యాంకు అకౌంట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఈడీ.. ఏడాది వారీగా లెక్కలు పరిశీలించడంతో ఈ బాగోతం బయటపడింది. నిధులపై కూపీ లాగగా, ఆ సొమ్మును ఆమె ప్రియుడి ఖాతాలో జమచేసినట్లు తేలింది. అకౌంట్స్ ఏజీఎంల నిర్లక్ష్యం కూడా ఇందుకు కారణం కావడంతో వారినీ సస్పెండ్ చేశారు. శ్రుతిపై కేసు నమోదు చేసి, ఆమెను ఉద్యోగం నుంచి తొలగించారు. ఆమె తల్లిదండ్రులను ఆఫీస్ కు పిలిచి విచారించినట్లు తెలిసింది. దారి మళ్లించిన రూ.1.05 కోట్ల నిధులను రికవరీ చేయాలని ఎండీ వల్లూరు క్రాంతి ఆదేశించారు. కాగా, పర్యాటకశాఖలో ప్రభుత్వ, ఔట్సోర్స్, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన డ్యూటీ చార్ట్ సరిగ్గా లేదు. ఉద్యోగులు ఎవరేం చేస్తున్నారో తెలియని పరిస్థితి. ఉద్యోగులను ప్రతి మూడేండ్లకు ఓసారి.. విభాగాలు మారుస్తుండాలి.

కానీ, అలా చేయకపోవడంతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని సమాచారం. అంతేగాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పర్యాటక శాఖలో అనేక అవకతవకలు జరిగాయనే ఆరోపణలున్నాయి. గతంలో పర్యాటక శాఖ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. కాగా, ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో విచారిస్తే గతంలో జరిగిన అక్రమాలు, నిధుల దారి మళ్లింపు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురుపేర్కొంటున్నారు.